క్లుప్తంగా

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతు



పెద్దపల్లిరూరల్: మండలంలోని సబ్బితం ప్రధాన రోడ్డు నుంచి గౌరీగుండాల జలపాతం వైపు వెళ్లే రోడ్డుకు బుధవారం తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టినట్లు మాజీ సర్పంచ్ చంద శంకర్, కందుల అశోక్, కీర్తి హరీశ్, రమేశ్, ప్రసాద్ తెలిపారు. రోడ్డు అధ్వానంగా మారడంతో నడవలేకపోతున్నామని రైతులు, గ్రామస్తులు ఎమ్మెల్యే విజయరమణారావు దృష్టికి తీసుకెళ్లారు. కాగా రూ.5లక్షలతో తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారని పేర్కొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ సుబ్బారెడ్డి

సుల్తానాబాద్‌రూరల్: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సీఐ సుబ్బారెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని గ్రామీణస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను రేగడిమద్దికుండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయగా బుధవారం సీఐ ప్రారంభించారు. సుల్తానాబాద్‌లోని వారాహి రెస్టారెంట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయగా 20 టీంలు పాల్గొన్నాయని నిర్వాహకులు గుజ్జ విజయ్ తెలిపారు. సతీశ్, తిరుమల్‌రావు, ఆర్గనైజర్స్ శివకృష్ణ, అలీం, వహీం ఉన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న హెచ్‌ఎం

పెద్దపల్లిరూరల్: మండలంలోని అప్పన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి మణికంఠ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. కరీంనగర్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన మణికంఠ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించడంపై హెచ్‌ఎం పురుషోత్తం, పీడీ సురేందర్ అభినందించారు. 3న నారాయణపేట జిల్లా గోస్కిలో జరిగే ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి పక్కాభవనం నిర్మించాలి



వినతిపత్రం అందజేస్తున్న గౌస్‌బాబా

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా భవనం నిర్మించాలని ఎండీ.గౌస్‌బాబా బుధవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల గదిలో కొనసాగుతున్నప్పటికీ గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ ప్రతినిధులు ఈదునూరి హరిప్రసాద్, సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, మహ్మద్ ఉస్మాన్ షరీఫ్, తాని పవన్‌కుమార్, కొయిలాల శంకర్, ఎస్.సదానందం ఉన్నారు.

లక్కారం కళాకారుడికి పురస్కారం



అవార్డు అందుకుంటున్న రవియాదవ్

ముత్తారం: మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన కనవేన రవియాదవ్ ఇటీవల తిరుపతిలో జరిగిన శ్రీస్వరవాణి కల్చరల్, స్నేహ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచి నేషనల్ యూనిక్ అవార్డు అందుకున్నాడు. మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, గ్రామస్తులు అతడిని అభినందించారు.



సంతోషం పంచుకునే పండుగ



సుల్తానాబాద్‌రూరల్: బతుకమ్మ పండుగ అంటేనే ఆటపాటలతో ఆనందంగా తమ సంతోషాన్ని ఇతరులతో పంచుకుని ఆడుకోవడం. తీరొక్క పూలు సేకరించి ఉదయాన్నే ఉపవాస దీక్షతో బతుకమ్మను అందంగా పేర్చడం ఎంతో సంబురంగా అనిపిస్తుంది. – కొయ్యడ స్వప్న, మియాపూర్, సుల్తానాబాద్

ఇష్టం వచ్చినట్లు ఆడుతున్నారు



యైటింక్లయిన్‌కాలనీ: మా కాలంలో బతుకమ్మ పండుగ వచ్చిందంటే అందరూ కలిసి ఒకచోట చేరి ఆడేవారు. ఒకరు బతుకమ్మ పాట పాడుతుంటే అందరూ అనుగుణంగా పాడేవారు. ఇప్పుడు డీజేపాటలు పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు ఆడుతున్నారు. – సోమిరెడ్డి శోభ, యైటింక్లయిన్‌కాలనీ

ఎప్పటికీ గుర్తుంటాయి



ఓదెల: ఏడాదికోసారి వచ్చే బతుకమ్మ ఆటపాటలతో పల్లెలు మురిసిపోతాయి. గ్రామాల్లో తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడే ఆటపాటలు ఎప్పటికీ గుర్తుంటాయి. సద్దుల బతుకమ్మ రోజు మా ఊళ్లో రాత్రి 12 గంటల దాకా బతుకమ్మ ఆడుతాం. ఊరి చెరువులో నిమజ్జనం చేస్తాం. – సామ మంగ, మహిళ, కొలనూర్



జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో..



గోదావరిఖని: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఓదెల: కొలనూర్‌లో..

ఎంగిలిపూల బతుకమ్మ

జిల్లావ్యాప్తంగా పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల్లో బుధవారం బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చారు. సాయంత్రం ఒక్కచోట చేరి చప్పట్లు కొడుతూ ఆడిపాడారు. – సాక్షి నెట్‌వర్క్



మంథనిలోని గాంధీచౌక్‌లో..



రామగిరి: బుధవారంపేటలో..



సుల్తానాబాద్‌రూరల్: మియాపూర్‌లో..



రామగుండం: బతుకమ్మతో మహిళలు, పిల్లలు



కమాన్‌పూర్ సుభాష్‌నగర్‌లో..



కాల్వశ్రీరాంపూర్‌లో..



సుల్తానాబాద్‌లో బతుకమ్మతో మహిళలు



ముత్తారంలో..



జూలపల్లి: మండల కేంద్రంలో..



యైటింక్లయిన్‌కాలనీ: రాణిరుద్రమదేవి చౌరస్తాలో

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



శుభ్రం చేస్తున్న జీఎం ఎల్వీ సూర్యనారాయణ

గోదావరిఖని: మహాత్మాగాంధీ స్ఫూర్తితో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ సూచించారు. స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం స్థానిక జీఎం ఆఫీసు ఎదుట పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ స్వచ్ఛతా స్ఫూర్తిని పెంపొందించేందుకు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, స్వచ్ఛత డ్రైవ్‌లు నిర్వహించడం, చెట్ల పెంపకం, పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టు అధికారి నెహ్రూ, ఎస్‌వోటూ జీఎం సంతోష్‌కుమార్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్‌కుమార్, డీజీఎం సివిల్ ధనుంజయ, డీజీఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డీజీఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్ పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లించాలి

రామగుండం: రైల్వే కాంట్రాక్టు కార్మికులకు దసరా బోనస్ చెల్లించాలని బుధవారం సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి రైల్వే ఏడీఎంఈ మల్లిఖార్జున్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అక్టోబర్ ఒకటో తేదీ నుంచి పెరిగిన డీఏతో పాటు ప్రతీ నెల వేతన స్లిప్పులు ఇవ్వాలని, జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలని కోరారు. ప్రతినిధులు ఎస్.భిక్షపతి, బొంకూరి మధు, యాసిన్, తిరుపతి, ప్రదీప్ ఉన్నారు.

స్వర్ణలతకు ఉత్తమ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ అవార్డు



అవార్డు అందుకుంటున్న స్వర్ణలత

ఫెర్టిలైజర్‌సిటీ: జిల్లాలో మహిళ, వయోవృద్ధుల సంక్షేమశాఖలో పనిచేస్తున్న బల్ల స్వర్ణలత ఉత్తమ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ అవార్డును మంత్రి సీతక్క చేతుల మీదుగా అందుకున్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో అవార్డు ప్రదానం చేశారు.

రెచ్చగొట్టే పోస్టులు వైరల్ చేస్తే జైలుకే

గోదావరిఖని: సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు వైరల్ చేసినా, ఫార్వర్డ్ చేసినా జైలుకు వెళ్తారని రామగుండం పోలీసు కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సంఘటనల నేపథ్యంలో బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మారణాయుధాలతో ఉన్న ఫొటోలను సోషల్‌మీడియా ప్రొఫైల్ డీపీ పెట్టడం నేరమన్నారు. సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియా ద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా పెడుతున్నామని సీపీ వెల్లడించారు. దీనికోసం రామగుండం పోలీస్‌కమిషనరేట్‌లో సోషల్‌మీడియా ట్రాకింగ్ సెంటర్ పనిచేస్తోందన్నారు.

మహనీయులకు నివాళి



కోల్‌సిటీ: నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, నగర మేయర్ బంగి అనిల్‌కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన పారిశుధ్య కార్మికులను సత్కరించారు. కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, ముస్తాఫా, ధాతు శ్రీనివాస్, కన్నూరి సతీశ్, కొమ్ము వేణు, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, కల్వల సంజీవ్, సలీం, ఎస్‌ఈ శివానంద్, ఈఈ రామన్ పాల్గొన్నారు.



గోదావరిఖని: నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



పెద్దపల్లిరూరల్: మున్సిపల్ ఆఫీసులో..



మంథని: నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ రమ



సుల్తానాబాద్: మున్సిపల్ కార్యాలయంలో..

మహాత్ముడికి నివాళి

జిల్లావ్యాప్తంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గాంధీ అడుగుజాడల్లో నడవాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



రామగుండం: అంతర్గాం ఎంపీడీవో ఆఫీస్‌లో..

• జాతీయ విద్యారత్న అవార్డుకు ఎంపిక

పెద్దపల్లిరూరల్: మండలంలోని నిమ్మనపల్లికి చెందిన డాక్టర్ అర్జున్ జాతీయ విద్యారత్న అవార్డుకు ఎంపికయ్యారని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, కార్యదర్శి విష్ణువర్ధన్ తెలిపారు. ఈనెల 6న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కరీంనగర్ ఎస్సారార్ ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న అర్జున్‌కు అవార్డు రావడంపై పలువురు అధ్యాపకులు, పలు సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

• పీహెచ్‌సీ తనిఖీ

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కమాన్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు తనిఖీ చేశారు. పీహెచ్‌సీకి వచ్చే బాధితులకు వైద్యసేవలు ఎలా అందుతున్నాయి. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి స్వాతిని అడిగి తెలుసుకున్నారు.

• కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలో బుధవారం కులవివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రావణ్, అశోక్, నాయకులు నవీన్, వెంకటస్వామి, శ్రీనివాస్, నర్సయ్య, ఇమ్రాన్, ఆదిత్య ఉన్నారు.

• వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు

కాల్వశ్రీరాంపూర్: ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న అంకంపల్లె, ఆశన్నపల్లె గ్రామాల్లోని రోడ్లకు మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య బుధవారం మరమ్మతు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే విజయరమణారావు రహదారుల మరమ్మతు కోసం రూ.10లక్షల నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరీ చేసిన ఎమ్మెల్యేకు, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్‌కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మంద వెంకన్న, గాజుల మోహన్, సంపత్, రమేశ్ మాదాసి సతీశ్, రామిడి తిరుపతిరెడ్డి, మొగిలి సదానందం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• గ్రామాల్లో స్వచ్ఛత ఈసేవ గ్రామసభలు

పాలకుర్తి: మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీల్లో గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం స్వచ్ఛత ఈసేవా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని విభాగాలకు చెందిన గ్రామస్థాయి అధికారులు, మహిళా సమాఖ్య సంఘం సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొని గ్రామంలోని అంశాలపై చర్చించారు. బసంత్‌నగర్‌లో జరిగిన సమావేశంలో ఎంపీవో సుదర్శన్ పాల్గొన్నారు.

• పాఠశాలలో సర్వమత ప్రార్థనలు

గోదావరిఖనిటౌన్: లాల్‌బహదూర్ శాస్త్రి, మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా లాల్‌బహదూర్‌శాస్త్రి, గాంధీజీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హెచ్‌ఎం, స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ సూర్యదేవర జ్యోతి, తదితరులు ఉన్నారు.

• అన్నప్రసాద వితరణ

జ్యోతినగర్: వాసవీమాత సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో వాసవి సేవాసమితి సభ్యులు అన్నప్రసాద వితరణ చేపట్టారు. అధ్యక్షుడు గాదంశెట్టి రాజు, కార్యదర్శి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు రావికంటి ఈశ్వరయ్య, అశోక్ పాల్గొన్నారు.

• ఎంఈవోకు సన్మానం

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ఎంఈవో ఆరెపల్లి రాజయ్యను ఏఐటీయూసీ సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి సునీల్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు సత్వరమే వచ్చేలా కృషి చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మండల అధ్యక్షురాలు తోడేటి లావణ్య, లీలావతి స్రవంతి, రచన, రత్నమాల, ఆర్.లింగయ్య, దేవేందర్ ఉన్నారు.

• పదేళ్ల పాలనలో రైతులను మోసం చేశారు

కమాన్‌పూర్: పదేళ్ల పాలనలో రైతులను మోసం చేసిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీదని కాంగ్రెస్ మండల నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడితే రైతుల కష్టాలు తీరుతాయని అనుకున్న రైతులకు మాత్రం కన్నీరే మిగిలిందని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, మాజీ ఎంపీపీలు మల్యాల రాంచంద్రంగౌడ్, కోలేటి మారుతి, నాయకులు గాండ్ల మోహన్, బాద్రపు శంకర్, మాజీ సర్పంచ్‌లు ఆకుల ఓదెలు, కట్కం రవీందర్ పాల్గొన్నారు.

• ఉత్తమ పారిశుధ్య కార్మికుడికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధి యైటింక్లయిన్‌కాలనీలో విధులు నిర్వహిస్తున్న ఉత్తమ పారిశుధ్య కార్మికుడు శంకర్‌ను బుధవారం గాంధీ జయంతి సందర్భంగా రామగుండం మున్సిపల్ అధికారులు సన్మానించారు. నరేశ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

• సిబ్బందికి యూనిఫాం పంపిణీ

రామగిరి: మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయల్లో, ఆయా గ్రామా పంచాయతీల్లో బుధవారం మహాత్మాగాంధీ జయంతి నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ఎంపీడీవో శైలజారాణి యూనిఫాం అందజేశారు. వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

• పండుగ అడ్వాన్స్ జీతంతో చెల్లించొద్దు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికులకు యజమాన్యం ఇస్తున్న పండుగ అడ్వాన్స్‌లు వారి జీతంలో కలిపి చెల్లించొద్దని హెచ్‌ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్, ఎండీ ఇస్మాయిల్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పండుగల అడ్వాన్స్ జీతంలో కలిపి చెల్లించడంతో ఇన్‌కామ్ ట్యాక్స్ ఎక్కువగా కట్ అవుతుందని పేర్కొన్నారు. పండుగల అడ్వాన్స్ సెపరేట్‌గా చెల్లించేలా సింగరేణి యజమాన్యం చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

నేటి నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సర్వే

కోల్‌సిటీ: ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపొందించడంలో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పైలట్ ప్రాజెక్ట్ కింద 48వ డివిజన్‌ను కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిక చేసినట్లు నగర మేయర్ బంగి అనిల్‌కుమార్ తెలిపారు. గురువారం నుంచి 7వ తేదీ వరకు ఇంటింటా సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో 48వ డివిజన్‌లో నిర్వహించనున్న సర్వేలో భాగంగా, ఇంటికి వచ్చే మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మేయర్ కోరారు.

పైలట్ ప్రాజెక్ట్‌కు ఎంపిక

పాలకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేకు పాలకుర్తి మండల పరిధిలోని గుడిపల్లి గ్రామం పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైనట్లు ఎంపీడీవో శశికళ తెలిపారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు ఈనెల 3వ తేదీ గురువారం ఉదయం 8:30కు తహసీల్దార్, పంచాయతీరాజ్ ఏఈ, ఎంపీవోలతో టీంలుగా ఏర్పడి పంచాయతీ కార్యదర్శులతో సర్వే చేయనున్నారు. గ్రామ ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులందరితో ఇంటివద్దే ఉండాలని, కుటుంబ సభ్యుల వివరాలతో పాటు ఫొటో తీసుకుంటారని, ఈవిషయాన్ని గమనించి గ్రామస్తులు అధికారులకు సహకరించాలని ఎంపీడీవో కోరారు.

దుబ్బపేట ఎంపిక

సుల్తానాబాద్: ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద సుల్తానాబాద్ మండలం దుబ్బపేట గ్రామం ఎంపికైనట్లు తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. గురువారం నుంచి గ్రామంలో ఇంటింటా డిజిటల్ కార్డు అందించేందుకు సర్వే చేపట్టనున్నట్టు ఆయన వివరించారు. సర్వేలో ఎంపీడీవో, ఎంపీవో, తహసీల్దార్, ఆర్ఐ, కార్యదర్శులు, కారోబార్లు సర్వేలో పాల్గొంటారని తెలిపారు.

ఉపాధిహామీ గ్రామసభ

జూలపల్లి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉపాధిహామీ పనుల నిర్వహణపై ఏపీవో సదానందం గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో పశువుల పాకల నిర్మాణం, సాగు నీటి కాలువల నిర్వహణ గురించి వివరించారు.